ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 27 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## ఘనంగా భక్త మార్కండేయ వార్షికోత్సవం

## శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. మార్కండేయ దేవస్థానంలో. భక్త మార్కండేయ స్వామి మూడో వార్షికోత్సవం. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని. గోలి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.



# రిసార్టులపై ..
# నియంత్రణ ఎక్కడ?

- కమాన్‌పూర్ ఘటనతో చర్చ
- అనుమతులు ఉన్నాయా?
- నిబంధనలు పాటిస్తున్నారా?
- యువకుడి మృతితో రిసార్టులపై ప్రశ్నల వర్షం

కరీంనగర్ క్రైం,జూన్ 26,ప్రజాజ్యోతి:
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ శివారులోని ఓ రిసార్ట్‌లో గురువారం నిర్వహించిన బర్త్‌డే వేడుక విషాదంగా ముగియడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.స్నేహితులతో కలిసి ఆనందంగా గడపాల్సిన వేడుక ఓ యువకుడి ప్రాణాలను బలిగొనడం ప్రతి ఒక్కరినీ కలచివేసింది.ఈ ఘటనతో నగర శివార్లలో విచ్చలవిడిగా వెలుస్తున్న రిసార్టులు,అక్కడ జరుగుతున్న ప్రైవేట్ పార్టీలు, వాటి నిర్వహణపై సంబంధిత శాఖల పర్యవేక్షణ ఎంత మేరకు ఉందనే

## ఇసుక కోసం ఎదురుచూపులు..



- మూడు రోజులుగా రవాణా బంద్..
- నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
- అధిక ధరల వసూళ్లపై ఆరోపణలు..

అక్రమ రవాణాపై అధికారుల కొరడా..!

సుల్తానాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల పరివాహక ప్రాంతాల్లో ఇసుక రవాణా గత మూడు రోజులుగా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు ఇసుక అందుబాటులో లేక పనులను నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో పాటు రోజువారీ కూలీలకు కూడా ఉపాధి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సామాన్య ప్రజలకు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ వ్యయంతో ఇసుక అందించాలనే ఉద్దేశంతో సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్, గట్టపల్లి, నీరుకుల్ల, తొగర్రాయి, గొల్లపల్లి గ్రామాల పరివాహక ప్రాంతాల నుంచి పెద్దపల్లి నియోజకవర్గ

## బీర్‌పూర్‌లో మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే సంజయ్ భారీ పర్యటన..

- లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- రూ. 1.60 కోట్లతో నిర్మించిన నూతన పీహెచ్‌సీ భవనం ప్రారంభం



## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలి



# ఫిట్‌నెస్‌కు 'గో ఫిట్'.. యువతకు స్ఫూర్తిగా రఘురాం

**– ఉద్యోగం చేస్తూనే ఆరోగ్యచైతన్యానికి శ్రీకారం**

**– ఐదు నెలల్లోనే యువతకు నమ్మకమైన వ్యాయామ కేంద్రంగా గుర్తింపు**





**సుల్తానాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి)** మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గిపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా యువతలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న వేళ.. వారికి ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తన వంతు కృషి చేయాలనే సంకల్పంతో సుల్తానాబాద్‌కు చెందిన కండలదీరుడు రఘురాం పూసల రోడ్డులో 'గో ఫిట్' పేరుతో ఆధునిక జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఐదు నెలల క్రితం ప్రారంభమైన ఈ జిమ్ ప్రస్తుతం పట్టణంతో పాటు పరిసర గ్రామాల యువతకు ఫిట్‌నెస్‌కు చిరునామాగా మారింది. ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూనే యువతను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిమ్‌ను ప్రారంభించినట్లు రఘురాం తెలిపారు. శరీర సౌష్టవం కోసం మాత్రమే కాకుండా ఆరోగ్య పరిరక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. రోజువారీ జీవితంలో కనీసం గంటపాటు వ్యాయామం చేయడం ద్వారా అనేక జీవనశైలి వ్యాధులను దూరం చేసుకోవచ్చని సూచించారు.

**శాస్త్రీయ విధానంలో శిక్షణ**

గో ఫిట్ జిమ్‌లో సభ్యుల వయస్సు, శారీరక సామర్థ్యం, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. కండరాల అభివృద్ధి, బరువు నియంత్రణ, శారీరక దృఢత్వం, స్టామినా పెంపు, ఫ్యాట్ లాస్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వ్యాయామంతో పాటు పోషకాహారం, జీవనశైలిలో పాటించాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు.



**ఉద్యోగార్థులకు ప్రత్యేక శిక్షణ**

పోలీసు, ఆర్మీ, పారామిలిటరీ, ఫైర్ సర్వీసులు తదితర యూనిఫాం ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన ఫిజికల్ ట్రైనింగ్‌ను కూడా అందిస్తున్నట్లు రఘురాం తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో సుల్తానాబాద్ యువత రాణించేలా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు.

**ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం**

నేటి యువత ఎక్కువ సమయాన్ని మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లకే పరిమితం చేస్తూ వ్యాయామాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని రఘురాం ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వ్యాయామాన్ని నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచి ంచారు. ఆరోగ్యమే నిజమైన సంపద అని, ఫిట్‌నెస్ కోసం వెచ్చించే సమయం జీవితానికి పెట్టుబడిగా భావించాలని అన్నారు

**తక్కువ ఫీజుతో ఆధునిక పరికరాలు,**

పరిశుభ్రమైన వాతావరణంలో శిక్షణ అందిస్తుండటంతో ఐదు నెలల వ్యవధిలోనే 'గో ఫిట్' జిమ్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన జీవన విధానం వైపు నడిపిస్తున్న రఘురాం సేవలను స్థానికులు అభినందిస్తున్నారు. ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచుతూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ జిమ్ రానున్న రోజుల్లో మరింత మందికి ఉపయోగపడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ప్రాథమిక పాఠశాల దాచారం కు పెయింటింగ్ వితరణ



**ఇల్లంతకుంట జూన్ 27(ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం  గ్రీన్ కో ఎనర్జీస్ ఫౌండేషన్ వారు రూపాయలు 1,33,000 /- విలువగల పెయింటింగ్ సామాగ్రిని ఫౌండేషన్ ప్రతినిధులు. అజిత్ గణేష్‌లు పాఠశాల ప్రధానోపాధ్యాలు బాల గౌడ్ కి అందించారు. ఈ సందర్భంగా బాలాగౌడ్ మాట్లాడుతూ మా పాఠశాలకు సహృదయంతో ముందుకు వచ్చి పెయింటింగ్ సామాగ్రి అందించిన ఫౌండేషన్ ప్రతినిధులకు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక నాగరాజు ఉప సర్పంచ్ అనిత రమేష్ సురేష్ రమాకాంత్ హారిక లు పాల్గొన్నారు

# ఘనంగా పీర్ల పండుగ వేడుక లు.

## మొక్కులు చెల్లించుకున్న. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామంలో పీరీల పండుగ వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు పీరీలను ఎత్తుకొని డప్పు సప్పులతో ఇల్లులు తిరి గారు మొక్కుబడులు ఉన్నవారు కానుకలు కట్టి మొక్కలు  చెల్లించుకున్నారు. ఈ  కార్యక్రమంలో  మాజీ  సర్పంచ్ మాదాసు సతీష్. కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ. ఓద్ది మొగిలి పోతార వేణి రాయ సాబ్. కొత్తపల్లి లింగమూర్తి. దాసరి విష్ణు.  దాసరి నరేందర్. తదితరులు పాల్గొన్నారు

# కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ

**– జూన్ 28 చలో కొడంగల్‌ను విజయవంతం చేయండి:**

**తెలంగాణ ఉద్యమకారుల పిలుపు**

**వీణవంక , జూన్ 26( ప్రజాజ్యోతి )** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా జూన్ 28న కొడంగల్‌లో నిర్వహించనున్న కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కడి సంజీవరెడ్డి, వీణవంక మండల యూవ ఉద్యమ కారుడు రాష్ట్ర కార్యదర్శి నీల నాగరాజు మాట్లాడుతూ, చేవెళ్ల వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కొడంగల్ వరకు చేపట్టనున్న కారు ర్యాలీలో రాష్ట్రంలోని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేకే కమిటీని ఏర్పాటు చేయడం ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు



ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కొడంగల్‌లో నిర్వహించే కృతజ్ఞత సభకు కరీంనగర్ జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు స్వచ్ఛందంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడేళ్ల కుమారస్వామి, కాన్స్టిట్యూయెన్సీ ఇన్‌చార్జి ఆరె రమేష్ రెడ్డి, రేణిగుంట్ల రజినీకుమార్, జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు మద్దూరి శంకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్ర భూమిరెడ్డి, జిల్లా కార్యదర్శి కనవేని సతీష్ కుమార్, రచ్చ గణేష్, అక్కనపెల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ వార్షికోత్సవం. శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం.



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. మార్కండేయ దేవస్థానంలో. భక్త మార్కండేయ స్వామి మూడో వార్షికోత్సవం. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని. గోలి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు గోపగోని సారయ్య గౌడ్ వంగల తిరుపతి రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు రమేష్. మండల అధ్యక్షుడు సబ్బని రాజమల్లు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఓడ్నాల శ్రీనివాస్. మాజీ సర్పంచ్ ఆడెపు రాజు. శంకర్ గోలి రమణయ్య. శ్రీకాంత్. ఓడ్నాల రాజయ్య. తదితరులు పాల్గొన్నారు

## ధర్మారంలో ఘనంగా అల్ఫోర్స్ పాఠశాల ప్రారంభం



**ధర్మారం, జూన్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ పాఠశాలను ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలకు విద్యారంగంలో విశిష్ట చరిత్ర ఉందని కొనియాడారు. డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని,నాణ్యమైన విద్య అందించడంలో అల్ఫోర్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రద ర్శనలు ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధ్యాగేటి ఉదయ్ యాదవ్,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక కోసం ఎదురుచూపులు..

- మూడు రోజులుగా రవాణా బంద్..
- నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
- అధిక ధరల వసూళ్లపై ఆరోపణలు..

అక్రమ రవాణాపై అధికారుల కొరడా..!



**సుల్తానాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండల పరివాహక ప్రాంతాల్లో ఇసుక రవాణా గత మూడు రోజులుగా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు ఇసుక అందుబాటులో లేక పనులను నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో పాటు రోజువారీ కూలీలకు కూడా ఉపాధి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సామాన్య ప్రజలకు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ వ్యయంతో ఇసుక అందించాలనే ఉద్దేశంతో సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్, గట్టపల్లి, నీరుకుల్ల, తొగర్రాయి, గొల్లపల్లి గ్రామాల పరివాహక ప్రాంతాల నుంచి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లేందుకు వెసులుబాటు కల్పించింది. అయితే ఈ విధానం అమలులో అనేక అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజకవర్గ అవసరాలకే ఇసుకను వినియోగించాల్సి ఉండగా, కొంతమంది వ్యక్తులు నిబంధనలను ఉల్లంఘించి ఇతర నియోజకవర్గాలకు, జిల్లాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా స్థానిక ప్రజలకు అవసరమైన సమయంలో ఇసుక అందక నిర్మాణ పనులు నిలిచిపోతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తున్నప్పటికీ, రవాణా పేరుతో ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీలకు మించి వసూలు చేయడంతో ఇల్లు నిర్మించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులు అదనపు భారం భరించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, ఇసుక అక్రమ రవాణాపై అధికారులు ఇటీవల నిఘా మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న పలు ట్రాక్టర్లను అధికారులు పట్టుకుని సీజ్ చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ చర్యల నేపథ్యంలో గత మూడు రోజులుగా ఇసుక రవాణా పూర్తిగా నిలిచిపోయిందని తెలుస్తోంది. అయితే ఈ అంశంపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇసుక రవాణా నిలిచిపోవడంతో ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర వ్యక్తిగత గృహ నిర్మాణాలు, చిన్నచిన్న నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయి. నిర్మాణ సామగ్రి సిద్ధంగా ఉన్నప్పటికీ ఇసుక లేక పనులు ముందుకు సాగకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు నిర్మాణ రంగంపై ఆధారపడిన మేస్త్రీలు, కూలీలు, ట్రాక్టర్ యజమానులు కూడా ఉపాధి కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం కల్పించిన ఉచిత ఇసుక విధానం అసలు లక్ష్యమైన సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పారదర్శకంగా అమలు చేయాలని, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటూనే నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఆలస్యం కాకుండా వెంటనే ఇసుక రవాణాను పునరుద్ధరించి, నియంత్రణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పదవీ విరమణ, పదోన్నతుల సందర్భంగా అధికారులకు ఘన సన్మానం



**రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** ఓసీపీ-2లో పదవీ విరమణ పొందుతున్న మేనేజర్ కె.వి. రామారావుకు ఘన సన్మానం నిర్వహించగా, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ భరత్ కుమార్‌కు స్వాగతం పలికారు. అలాగే పదోన్నతులతో బదిలీ అయిన అధికారులు ఆవుల సంపత్ కుమార్, ఆసిఫ్ యాసిన్‌లను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఓసీపీ-2 ఆర్-3 ఏరియా రిలే డీ సూపర్వైజర్లు, ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో మంగళవారం కల్వచర్లలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సన్మాన సభ జరిగింది. ఈ నెల 30న పదవీ విరమణ పొందనున్న ఓసీపీ-2 మేనేజర్ కె.వి. రామారావుకు సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. అదే సమయంలో ఓసీపీ-2కు కొత్త మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన భరత్ కుమార్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మేనేజర్‌గా పదోన్నతి పొంది ఓసీపీ-3కు బదిలీ అయిన ఆవుల సంపత్ కుమార్, క్వాలిటీ ఇన్‌చార్జిగా పదోన్నతి పొంది ఆర్‌జీ-3 ఏరియాకు వెళ్లిన ఆసిఫ్ యాసిన్ లను కూడా ఘనంగా సన్మానించారు. వారి సేవలను ప్రశంసిస్తూ భవిష్యత్ బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి జంగేటి రాజశేఖర్, ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.వి.ఎన్. చంద్రశేఖర్, రక్షణ అధికారి కాలేశా, అడిషనల్ మేనేజర్లు రాజశేఖర్, జయాకర్, లచ్చు తదితరులు హాజరై సన్మానితులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సూపర్వైజర్లు, ఈపీ ఆపరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# రాజ్యాధికార పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఇల్లంతకుంట జూన్ 27(ప్రజజ్యోతి)** జూలై 5న భువనగిరిలో జరిగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ భారీ బహిరంగ సభ 'సమరభేరి'ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు మొగిలి బాబు శుక్రవారం రోజు మండల కేంద్రంలో కురుమ సంఘం అధ్యక్షుడు బైరి బాలయ్య, సంఘ సభ్యులను కలిసి సభకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు, క్లబ్ సభ్యులకు కూడా సభ ఆహ్వాన పత్రికను అందజేసి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వొళ్ళల రమేష్, పర్స ఐలయ్య, మ్యాకల తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాల ఉత్పత్తిదారుల వార్షిక మహాసభ

**తిమ్మాపూర్ జూన్ 26 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం లో పాల ఉత్పత్తి దారులు సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 24వ వార్షిక మహాసభ సందర్భంగా అధ్యక్షులు పోతుగంటి సంపత్ సభను నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా డైరీ రూట్ సూపర్వైజ్ సింగిరెడ్డి మల్లారెడ్డి హాజరయ్యారు దీనిలో భాగంగా సెక్రటరీ గుశీటి మధుకర్ ఆదాయ లాభ నష్టాలు వివరించారు సంస్థ వార్షిక 89,00,792 లక్షల టర్నోవర్ చేయగా 5,34,464 నిఖర లాభం వచ్చింది. అలాగే సంవత్సరకాలంలో సంఘంలో అత్యధిక పాలు సరఫరా చేసిన ఉత్పత్తి దారులకు ఆవుపాలలో మొదటి బహుమతి బూడిద సంపత్ ద్వితీయ బహుమతి కొల కని రాజయ్య గేదపాలలో మొదటి బహుమతి సిర్ర లచ్చయ్య ద్వితీయ బహుమతి తాళ్ల పెల్లి సూరమ్మ ఇవ్వడం జరిగింది అధ్యక్షులుగా రెండవసారి పోతుగంటి సంపత్ గారిని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు అలాగే రెండు పాలక వర్గ స్థానాలు పదవీకాలం ముగియడంతో పురుషుల నుండి కోలిపాక రామస్వామి స్త్రీ నుండి పారునంది రేఖ ఎన్నికైనారు . ఈ కార్యక్రమంలో పాలక వర్గా సభ్యులు ఖవ ్మం ఓదలు పారునంది మల్లేష్ సానగొండ అనిల్ అనగోని రాజయ్య రావుల మల్లేశం కొలకని రాజయ్య జేజేల కనకమ్మ సిర్ర లచ్చయ్య దుర్గం హైమవతి సిబ్బంది బీనపల్లి చరణ్ బొగ్గుల చంద్రిక కొలిపాక సాయి చరణ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# హైదరాబాద్‌లో ఘనంగా పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు



**రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సింగరేణి, ఎన్‌టిపీసీ, టీజీఎస్‌ఆర్టీసీ, ఎన్‌పీడీసీఎల్, జెన్‌కో, అల్ట్రాటెక్ తదితర సంస్థల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగుల సంక్షేమం కోసం తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉద్యోగుల సదస్సు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ స్వకులశాలి సమాజ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 18 జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు 500 మందికి పైగా ఉద్యోగులు హాజరయ్యారు. సదస్సులో సంఘం ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు పద్మశాలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఉద్యోగ, సామాజిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి టీపీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల గంగయ్య, సహాయ కార్యదర్శి డా. దుబాసి విష్ణుమూర్తి, జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షుడు తాటికొండ శంకర్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, జూనియర్ లెక్చరర్ డా. వల్లాల రామకృష్ణతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం టీపీయూఎస్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతే సంఘం బలమని, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# స్పెషల్,ఇన్సటివ్,రెవిజన్‌లికార్యక్రమం విజవంతంచేయండి

## – బూర్గుపల్లి.పరమేష్,బి.జె.పి. రూరల్ మండలఅధ్యక్షుడు



**వేములవాడ,జూన్,27:ప్రజాజ్యోతి.** వేములవాడపట్టణంలోశుక్రవారం రోజునబీజేపీవేములవాడరూరల్ మండలపార్టీఅధ్యక్షు లుబూరుగుపల్లి.పరమేష్ఆధ్వర్యంలోశక్తికేంద్రం ప్రముఖ్, ప్రభారీల సమావేశం నిర్వహించడంజరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఐ. ఆర్ (స్పెషల్,ఇంటెన్సివ్,రెవిజన్ )కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ,సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వి జయవంతంచేయా లనిసూచించారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లా డుతూ ఓటర్ జాబితాలో ఉన్న వారందరూ న్యూమరేషన్ ఫారం త ప్పనిసరిగా ఇంపాలని ఫారం ప్ర స్తుత ప్రస్తుత పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు, బి. ఎల్. వో. లకు ఓటర్లుతప్పకుండాఅందించేలచూడాలన్నారు అలాగే బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలచూడాలి.ఎస్. ఐ.ఆర్, పై,ఈ. ఆర్. వో లు భూతా ధికారులతో ప్రత్యేకహోదా సమగ్రసవరణఅనేది చాలాప్రత్యేక మైన బుత్ అధికారులు తప్పనిసరిగాక్షేత్రస్థాయిలోఅందుబాటులో ఉండాలచూడాలన్నారు బి. ఎల్. ఓ. లు ఇంటికి వెళ్లి ఓటర్ జాబి తాలో ఉన్న వారందరికీ న్యూమరేషన్ ఫారం అందించేల చూడాల న్నారు పారాలు నింపడంలో సాయం చేయాలి.ప్రతి ఓటరు తమ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు సిద్ధంగా పెట్టుకోవాలని సూచించారు బి ఎల్ ఓ లు కు పారాలు పాస్పోర్ట్ ఫోటోలు వచ్చే నెల జులై 24వ తేదీలోగా ఇవ్వా లన్నారు వీఆర్వోలు,ఏఈఓలు బి.ఎ.ఎల్. ఓ.లు క్షేత్రస్థాయిలో వచ్చినప్పుడుసాయముఅందించాలని క్షేత్రస్థాయిలో బి.ఎల్. ఓ కు ఐడి కార్డులతో వచ్చిన వారికి తమ పాత ఓటర్ కార్డులు ఆధా ర్ కార్డులు ఇతర కార్డులు మన పూర్తి వివరాలు అందించి ఓటర్ నమోదుకార్యక్రమంపూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కోరారుఈ సమావేశంలో మండల ప్రధా న కార్యదర్శి తోట శేఖర్ శక్తి కేం ద్రం ప్రముఖ్, ప్రభారీలు సుంకరి నరేందర్, లింగంపెల్లి కుంటయ్య, మంద రాజేందర్, జంగం వంశీ, చింతకుంట గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ టీబీ నిర్మూలనలో భాగంగా టిబి నిర్ధారణ పరీక్షలు

## టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి..



**ముత్తారం, జూన్ 26 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఛాతి ఎక్స్‌రేలు, తేమడ పరీక్షలు నిర్వహించి, టిబి వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్..



**ముత్తారం,జూన్ 26(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మండల బి.ఆర్ఎస్ నాయకులతో కలిసి పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము చంద్రయ్య కుమార్తె ధనలక్ష్మి నూతన వస్త్రాలంకరణ మహోత్సవం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. **అనంతరం పరామర్శ..** మండల కేంద్రానికి చెందిన రాగుల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,శుక్రవారం మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, మల్యాల రాజయ్య, రామగాళ్ల మధు కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్,తాత బాలు,సల్ల సమ్మయ్య,రాగుల రాజేశం, దాసరి దామోదర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి డా. కావటి సతీష్ యాదవ్



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 26 ప్రజా జ్యోతి:** హైదరాబాద్‌లో ఈ నెల 28న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి డాక్టర్ కావటి సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం లభించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను గుర్తించి, వారి సంక్షేమం కోసం కేకే కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కమిటీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్ బాబుకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి అర్హత కలిగిన ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, గౌరవప్రదమైన పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్, అలాగే ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో ఏర్పడిన జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ విధానాలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణలో కూడా సమగ్ర సంక్షేమ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, వ్యాకలదేవ్‌పల్లి సర్పంచ్ మద్యల సంపత్, జావేద్ ఖాన్, ఖమ్మం సురేష్, బోయిని సుమన్, శ్రవణ్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తంగళ్ళపల్లి జూన్ 26 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి యూత్ నాయకులు చిట్యాల భాను ,గ్రామశాఖ అధ్యక్షులు నాగరా జు,నరేష్,శిరీషపాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు పిట్లా శ్వేతా,చిట్యాల రేణుక,దొగ్గల వజ్రవ్వ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలి

### ...పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి
### ...అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలో అవగాహన ర్యాలీ, మానవహారం



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 26 ప్రజా జ్యోతి:**రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని కళాశాల మైదానం నుంచి జెండా చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ హాజరయ్యారు.ఏసీపీ జి.కృష్ణ మాట్లాడుతూ,నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు.యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో,మంచి అలవాట్లతో ఎదగాలని,గంజాయి, మద్యం,సిగరెట్లు, ఇతర మాదకద్రవ్యాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివించి వారి మంచి భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారని,వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని కోరారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు.తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొంటూ,డ్రగ్స్ వినియోగం,విక్రయం, అక్రమరవాణా లేదా గంజాయి సాగుకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే డయల్-100 లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1908కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.గంజాయి సాగు,అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగంలో పాల్గొనే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమైన డ్రగ్స్ రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.గత కొన్ని రోజులుగా పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, గోదావరిఖని ఏసీపీ రమేష్,సీఐ ప్రవీణ్ కుమార్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.డ్రగ్స్ వినియోగం మానవ శరీరంలోని కేంద్ర నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపి ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యాభ్యాసంతో పాటు ఆరోగ్యకరమైన జీవ నశైలిని అలవర్చుకుని శారీరక,మానసిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి విద్యార్థి,ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లా,డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని డీసీపీ పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు,ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కృషి చేస్తామని డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పెద్దపల్లి ఎస్ఐ నరేష్, రూరల్ ఎస్ఐ మధుకర్,ఎస్ఐ శ్వేతతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది,విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధులకు రాని వైద్యుల పేరున నెలనెల జీతాలు స్వాహా

- -రూ.కోటిమేర ప్రభుత్వ ఖజానాకు టోకరా..
- -వైద్యసేవ ముసుగులో రూ.కోట్లల్లో అవినీతి..
- -మహిళా ఉద్యోగులపై లైంగిక ఆరోపణతో సస్పెండ్..
- -ఆసుపత్రి సూపరిండెంటుపై సంచలన ఆరోపణలు..
- -రాష్ట్రీయ హిందూ పరిషత్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల భూపాల్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 26 ప్రజా జ్యోతి;** వైద్యసేవ ముసుగులో భారీ అవినీతికి పాల్పడుతూ వైద్య విధాన పరిషత్ అధికారులను మోసం చేస్తున్న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పై విచారణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మండల భూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంటుపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో నలుగురు వైద్యులతో కమీషన్లు మాట్లాడుకొని వారు విధులకు హాజరు కాకపోయినా వేతనాలు మంజూరయ్యేలా చేస్తున్నాడని వెళ్ళడిం చారు. ఇప్పటి వరకు రూ.కోటిమేర చేయని విధులకు జీతాలు చెల్లిస్తూ కమీషన్ల కింద నజరాణా పొందాడని తెలిపారు. ఆసుపత్రిలోని పరికరాల కొనుగోలులో, టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇదేవిష్యమై తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమీషనరుకు ఫిర్యాదు చేశామన్నారు. ఇటీవల కమలాపూరుకు బదిలి చేసినప్పటికీ తన పరపతిని ఉపయోగించి తిరిగి పెద్దపల్లికి బదిలి చేయించుకున్నాడని, ప్రస్తుతం పరకాలకు బదిలీ అయినట్టుగా రికార్డులో ఉన్నప్పటికీ పెద్దపల్లిలోనే విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. గతంలో మహిళా ఉద్యోగినిలను వేధించినట్లు ఆరోపణలు రాగా అప్పటి అధికారులు శ్రీధరుపై శాఖాపరమైన చర్యలు తీసుకొని సస్పెండయిన విషయాన్ని మండల్ భూపాల్ గుర్తు చేశారు. తమవద్ద ఉన్నా ఆధారాలతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్న ఆయన విచారణ కమిటీ వేసి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధరుపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు చీకటి రాజు, జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పల్లపు అశోక్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2 'భూ పోరాటం'ను విజయవంతం చేయాలి:

## -టీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి సలేంద్ర కొమురయ్య

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 26 ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం జూలై 2న హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించనున్న 'భూ పోరాటం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి సలేంద్ర కొమురయ్య పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సలేంద్ర కొమురయ్యతో పాటు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ బోగే పద్మ, నాయకుడు మట్ట రాజయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు త్యాగాలు చేసి, జైలు జీవితం గడిపి, అమరులయ్యారని గుర్తు చేశారు. అలాంటి ఉద్యమకారులు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, నెలకు రూ.25 వేల పింఛన్, గుర్తింపు కార్డులు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీల అమలులో పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. జీవో జారీ చేసి, కేకే కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ సమస్య




పరిష్కారంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉద్యమకారులకు అండగా నిలుస్తూ జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో 'భూ పోరాటం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని మిలియన్ మార్చ్‌ను తలపించేలా విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పోతు కనకయ్య, దుస్స రవీందర్, హుస్సేన్ రజాక్, అవుదుర్తి శ్రవణ్, బోగే రాజేశ్వరి, దేవా అనసూర్య, అనంతగిరి సంపత్, చామనపల్లి చంద్రశేఖర్‌తో పాటు టీఆర్ఎస్ నాయకులు బొంగోని శంకరయ్య, దేవనంది లక్ష్మయ్య, సీహెచ్ హనుమాన్లు, కె. రవీందర్, గడ్డం నరసింహ, బి మహేష్, బొంకూర్ సుభాష్, బొల్లబత్తుల భూమయ్య, అంబాల మహేష్, పెద్ద కొమురయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన మంత్రి అడ్లూరి



**పెద్దపల్లి ప్రతినిధి 26 ప్రజా జ్యోతి;**అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల విద్యార్థులను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. మే 29నుండి 31వరకు నేపాల్ దేశం కాట్మాండ్ లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్స్ షిప్ పోటీలల్లో పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రూపగాని వినూత్న అండర్ 9-10 బాలికల స్పారింగ్ విభాగంలో ప్రథమ స్థానం నిలువగా అండర్ 14-15 బాలికల స్పారింగ్ విభాగంలో వి నిహారిక ప్రథమ స్థానంలో నిలవగా దాసరి ధనస్విని 9-10 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు.ఓదెల గ్రామానికి చెందిన లాగిశెట్టి శరణ్య 16-17 బాలికల స్పారింగ్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించగా అండర్ 17-18 బాలికల స్పారింగ్ విభాగంలో ఎంబడి చందన తృతీయ స్థానం స్థానం బ్రౌంజ్ సాధించారు. కరాటే మాస్టర్ కాలువల రమేష్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలువగా వీరిని మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు.

# మొలంగూర్ లో పీర్ల పండుగ ఘనంగా మత సామరస్యానికి ప్రతీక


**శంకరపట్నం జూన్ 26 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో పీర్ల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పీర్ల చావడిలో పీర్లను ప్రతిష్టించి ప్రతిరోజూ ఫాతెహాలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి పీర్లకు పంచలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు, చిన్నారులు పీర్లను దర్శించుకుని పాల చుక్కలు సమర్పించారు.శుక్రవారం రాత్రి పీర్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. డప్పు దరువులతో పీర్లను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. యువకులు అలీ-హుస్సేన్ నినాదాలతో, మాతం వేస్తూ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీ నాయకులు నాయకుడు హాజరై పీర్లకు దట్టీలు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ పీర్ల పండుగ మత సామరస్యానికి, మానవత్వానికి నిదర్శనం. హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకునే ఈ పండుగ మన గ్రామ ఐక్యతకు ప్రతీక. ఎప్పుడూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుంది" అని



అన్నారు.మా తాత ముత్తాతల కాలం నుంచి మొలంగూర్‌లో పీర్ల పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగింది అని తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై శేఖర్ రెడ్డిబినేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ధాన్యం కుంభకోణంలో సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ హస్తం..?

## - వైరల్ వీడియోలతో కొత్త మలుపు.. సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి: - మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్




**కొనరావుపేట, జూన్ 26(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంచలనం సృష్టించిన ధాన్యం కుంభకోణం రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. ఈ వ్యవహారంలో కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బోయిని దేవరాజు, పాత్ర ఉందని, అప్పారెల్ పార్క్‌లో ధాన్యం బస్తాల మళ్లింపులో ఆయన ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారనే ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలతో మరింత బలపడుతున్నాయని కోనరావుపేట మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ ఆరోపించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాపేట ఐకేపీ కేంద్రం నుంచి రైతుల పేర్లపై మొత్తం 467 ధాన్య బస్తాలను ట్రక్ ట్రాన్స్‌పోర్ట్ పత్రాల ఆధారంగా వ్యాన్ డ్రైవర్ బుట్టం ప్రభాకర్‌కు అప్పగించారు. నిమ్మపల్లి ఏఎంసీ గోదాంలో ఖాళీ లేకపోవడంతో ఐకేపీ సిబ్బంది సూచన మేరకు ధాన్యాన్ని అప్పారెల్ పార్క్ గోదాంకు తరలించారు.అప్పారెల్ పార్క్‌లో అన్‌లోడ్ జరుగుతున్న సమయంలో 25 బస్తాలు దిగిన అనంతరం, మల్కాపేటకు చెందిన తాడు శ్రీనివాస్, జంగిటి రాములు అనే వ్యక్తులు వచ్చి 89 బస్తాలను నిలిపివేసి, మిగిలిన ధాన్యాన్ని మరో లారీలోకి తరలించాలని ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. డ్రైవర్ నిరాకరించినప్పటికీ, సర్పంచ్ బోయిని దేవరాజును అక్కడికి తీసుకువచ్చి, గోదాం ఇన్‌చార్జితో కలిసి ట్రాన్స్‌పోర్ట్ రసీదులో 89 బస్తాలను తగ్గించి కొత్త ఎంట్రీ చేసి, ఆ బస్తాలను మరో లారీలోకి ఎక్కించినట్లు ఆరోపణలు ఉన్నాయని చంద్రయ్య గౌడ్ తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, వాటిని కూడా విచారణలో భాగంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం మళ్లింపులో ఎవరి పాత్ర ఉన్నా వారిని చట్టం ముందు నిలబెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.

## పోతారం గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ కు పాలాభిషేకం..

**అక్రమ పట్టాల రద్దు పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు..**



**ముత్తారం,జూన్ 26 (ప్రజా జ్యోతి)** అక్రమంగా భూమిని పట్టాలు చేయించుకొని 80 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న 48 మంది పేద రైతుల భూమి పట్టాలు కానివ్వకుండా చేసిన అక్రమార్కుల పట్టాలను పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీకర్ష పట్టాలను రద్దు చేసినందుకు పోతారం రైతులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చిత్రపటానికి మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తారం మండలం పోతారం గ్రామంలో 59 సర్వే నెంబరు గల భూమిలో, మైదం బండ 113 సర్వేనెంబర్ గల భూమిలో అక్రమ పట్టాలు రద్దు చేసినందుకు శుక్రవారం రోజున పోతారం గ్రామంలో గత 80 సంవత్సరాల నుండి. అట్టి భూమిపై మోక మీద ఉండి పట్టా లేని 48 మంది పేద రైతులు పలు మార్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అక్రమార్కుల పట్టాలను రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. భూభకాసురుల నుండి ప్రభుత్వం తిరిగి భూమిని స్వాధీనం చేసుకోవడం,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం సంతోషకరం అన్నారు . కబ్జాదారుల కోరల్లో నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకోనేందుకు కృషిచేసిన ఆర్డిఓ మంథని, ముత్తారం మండల తహసిల్దార్, రెవెన్యూ అధికారులందరికీ పేరుపేరునా నిరుపేద ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి మా తాతల తండ్రుల నుండి ఇదే భూమిపై గత 80.90 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు భూ కబ్జాకు పాల్పడిన అక్రమార్కులను ఉద్యోగం నుండి తొలగించి, అరెస్టు చేసి వారి నుండి రెవిన్యూ రికవరీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 59 సర్వే నెంబరు, 113 సర్వే నెంబరు భూమిలో మోక మీద రైతులు పాల్గొన్నారు

## "రైతు భరోసా" కు దరఖాస్తులు చేసుకోవాలి

**చొప్పదండి, జూన్ 26 (ప్రజా జ్యోతి):**
కొత్తగా జూన్ 15 (2026) లోపు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాలని చొప్పదండి ఏఈఓ రమ్య జ్యోత్స్న శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలను ఆమె పేర్కొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ తోపాటు దరఖాస్తు ఫారాన్ని పూర్తిగా నింపి ఇవ్వాలని కోరారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం

**– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ,జూన్,27:ప్రజాజ్యోతి.** ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. శుక్రవారం వేములవాడ పట్టణంలోని వేములవాడ రూరల్ మండల మరియు పట్టణ పరిధికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం, అనర్హుల పేర్లు తొలగించడం, మార్పులు, చేర్పులు, సవరణలు చట్టబద్ధంగా జరిగేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన పత్రాలను సేకరించి దరఖాస్తులను సక్రమంగా పూర్తి చేయించాలన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు..ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారం ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలివేములవాడ నియోజకవర్గ పరిధిలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ వారు ఆసత్యపు ఆరోపణలో చేస్తున్నారని అన్నారు.. అనునిత్యం అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారాన్ని ఎప్పటి కప్పుడు తిప్పి కొట్టాలన్నారు.

# కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం

**– బీజేపీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా రేగుల సంతోష్ బాబు**



**వేములవాడ,జూన్,27:ప్రజాజ్యోతి.** భారతీయ జనతా పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తకు అరుదైన గౌరవం దక్కింది.ఈ సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్,పార్టీ సీనియర్ నాయకుడు రేగుల సంతోష్ బాబును బీజేపీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అధిష్ఠానం నియమించింది.శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు సూచనల మేరకు రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులను ప్రకటించారు.ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా రేగుల సంతోష్ బాబుకు బాధ్యతలు అప్పగించారు.పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తూ,ప్రజల సమస్యలపై స్పందిస్తూ,సంస్థాగత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న సంతోష్ బాబుకు ఈ బాధ్యతలు అప్పగించడం ఆయన సేవలకు పార్టీ ఇచ్చిన గుర్తింపుగా కార్యకర్తలు అభివర్ణిస్తున్నారు.సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమశిక్షణ,అంకితభావంతో ఎదిగిన ఆయనకు ఈ పదవి దక్కడం జిల్లాలోని బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్,ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు,పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ లతో పాటు నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు రేగుల సంతోష్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓబీసీ మోర్చా మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు సమర్థవంతంగా పనిచేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.తనపై పూర్తి విశ్వాసం ఉంచి ఈ అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని పేర్కొన్నారు.పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు,ఓబీసీ వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు.ప్రతి కార్యకర్తను కలుపుకొని జిల్లాలో ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా రేగుల సంతోష్ బాబు నియామకాన్ని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించాయి.ఆయన నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీజేపీ ఓబీసీ మోర్చా కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని నాయకులు,కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి

## – గునుకొండ శైలజ సర్పంచ్

రామడుగు,జూన్ 26( ప్రజాజ్యోతి ) గ్రామంలోని ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్కను నాటి వాటిని పెరిగేలా చూడాలని షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ అన్నారు. మండలంలోని షా నగర్ గ్రామ పరిధిలో గల ఎల్లమ్మ చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి ఒక్క మొక్కను ఏపుగా పెరిగేలా సంరక్షించాలన్నారు . నాటే మొక్క పరిసరాలకు అనువైనదిగా ఉపయోగకరమైనదిగా మొక్కలను నాటాలన్నారు. స్థానిక నర్సరీలో ఉండే మొక్కలను గ్రామ పరిసరాల్లో ప్రభుత్వ భూములు ఆటడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు గ్రామస్తులందరూ ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించాలని కోరారు ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్ ,వార్డు సభ్యులు పర్లపెల్లి నరేష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొత్త అనిల్ ,మాజీ ఎంపీటీసీ కొత్త పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ మహిళా సంఘం సభ్యులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ రూరల్ పోలీసుల విస్తృత తనిఖీలు,



కరీంనగర్ క్రైం,జూన్ 26,ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం విస్తృత తనిఖీలు,గాలింపు చర్యలు చేపట్టారు.డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుస్సేనిపుర రైల్వే స్టేషన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ప్రతిమ మెడికల్ కాలేజీ పరిధిలోని దుకాణాలు,పాన్ షాపులు,కిరాణా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలను పరిశీలించినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.అలాగే బహదూర్‌ఖాన్‌పేట్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రెండు బొలెరో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు, ప్రభుత్వ అనుమతి లేకుండా సులానాబాద్ మండలం కబంధపూర్ నుంచి చొప్పదండికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు.ఈ ఘటనలో రెండు బొలెరో వాహనాలను స్వాధీనం చేసుకుని, యజమానులు సయ్యద్ ఖాదర్, ఎక్ సలీం, డ్రైవర్లు సంబోధి శ్రీనివాస్,షేక్ సల్మాన్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అనంతరం వారిని కోర్టు లో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు.ఇకపై ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినా, పాన్ షాపులు లేదా కిరాణా దుకాణాల్లో నిషేధిత వస్తువులను విక్రయించినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే సస్పెక్ట్ షీట్లు తెరిచి జైలుకు పంపిస్తామని సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.ఈ గాలింపు చర్యల్లో డాగ్ స్క్వాడ్‌తో పాటు కరీం నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది,మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులు పేదల కొరకు ఆరాటపడితే తప్ప..

### – భూ బకాసురులకే అండగా ఉండాలా?

### – పేద గిరిజనులను పట్టించుకునే వాళ్లు ఎవరు.. మాకు న్యాయం చేసేది ఎవరు?

**ముత్తారం, జూన్ 26 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఓడేడ్ గ్రామ పంచాయితీలోని వెంకటేశ్వర్ల పల్లిలో సర్వే నంబర్ 402 జరుగుతున్న భూ వివాదంలో ఓడేడ్ గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ని రాజకీయ స్వలాభం కోసమని విమర్శించడం సరైంది కాదని గిరిజనులు పేర్కొన్నారు. గతంలో సీలింగ్ భూములుగా ప్రకటించినప్పుడు తమ తాతల తండ్రుల నుండి ఆ భూమిని సాగుచేసుకున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు భూములకు డిమాండ్ పెరగడంతో ఆ భూములు తమవేనని కొందరు అక్రమమైన పట్టాలు సృష్టించి చదును చేసుకొని పంట సాగు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీలింగ్ భూములను చూడడానికి ఈ నెల 23వ తేదిన వచ్చిన కలెక్టర్ కు మా పేద గిరిజనులకు న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించామని గుర్తుచేశారు. గతంలో కూడా ఈ భూమిపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు కలెక్టర్ కు వినతి పత్రాలు



ఇచ్చామని కానీ ఏ అధికారి కూడా తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా పేదలకు అన్ని విధాలుగా సహకరిస్తూ తమకు న్యాయం చేయడం కోసం పేద ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కష్ట పడుతున్న సర్పంచ్ దంపతులను విమర్శించడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకొని తమకు న్యాయం చేసేవిధంగా సహకరించాలని కోరారు.

### చొప్పదండి ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**ఎల్లారెడ్డిపేట జూన్ 26( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోనూ ఈరోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును మండల కాంగ్రెస్ ఒనాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి సర్పంచ్ల ఫోరం కన్వీనర్ దొమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### బొప్పాపూర్ లో సమగ్ర ఓటర్ సర్వేని తనిఖీ చేసిన తాసిల్దార్ సుజాత....



**ఎల్లారెడ్డిపేట జూన్ 26( ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా సమగ్ర ఓటర్ సర్వే సార్ లో భాగంగా ఓటర్ ఇంటింటికి ఎనిమరేషన్ పత్రాలు పంపిణీ లో అసిస్టెంట్ ఎలక్ట్రికల్ అధికారి ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ సుజాత తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విపిఓ కంచర్ల అంజమ్మ ,జక్కుల మహేందర్ ఓటర్లు కుక్కలు కలిసి ఓటర్ స్లిప్పులను పంచారు.

### కాల్వ శ్రీరాంపూర్‌లో మొహరం వేడుకలు

### ..పాల్గొన్న మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్, జూన్ 26,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో మొహరం వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి అలంకరించిన పీర్లను దర్శించుకుని, ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగానికి ప్రతీక అని కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం మన దేశ సాంప్రదాయమని అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు బంగారి రమేష్, జిన్న రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, యువజన సంఘం మండల అధ్యక్షులు శివరామకృష్ణ, బద్రి, అన్వేష్ మెట్టు సంతోష్ మరియు కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భర్త కనిపించడం లేదంటూ భార్య ఫిర్యాదు

### – మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు



రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) : భర్త కనిపించడం లేదంటూ భార్య పోలీసులను ఆశ్రయించిన ఘటన రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై తాడవేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, కల్వచర్ల గ్రామానికి చెందిన బొంత సాయమల్లు (40) ఈ నెల 24న మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆరోజు నుండి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అనంతరం బంధువులు, పరిచయస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో సాయమల్లు భార్య రజిత శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తాడవేని శ్రీనివాస్ తెలిపారు.

## సీసీ రోడ్లకు భూమి పూజ



చిగురుమామిడి/జూన్ 26, ప్రజా జ్యోతి చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామంలో 20లక్షల రూపాయల విలువ చేసే సీసీ రోడ్డు పనులకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సర్పంచ్ గద్దం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ లు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరుశు రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్ర అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నారాయణరెడ్డి, పెద్దపల్లి రాము,రాజిరెడ్డి, బద్దం మల్లారెడ్డి,సంతోష్, బోయిని మొండయ్య, కుమార్,కనకయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### తాతమ్మకు ఘనంగా బోనాలు.. భక్తిశ్రద్ధలతో వనభోజనాలు



భీమారం, జూన్ 26(ప్రజాజ్యోతి ): భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో గ్రామదేవత తాతమ్మకు శుక్రవారం కుమ్మరి కులస్థుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామంలో ప్రతి ఏడాది తొలకరి వర్షాలు కురిసిన అనంతరం మహాలక్ష్మి, పోసమ్మ, ప్రభురాయుడు, మదేలయ్య, తాతమ్మ దేవాలయాల్లో వరుసగా పూజలు నిర్వహి ంచడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా తాతవ్మ ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించడంతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వనభోజనాలు చేశారు.

## బీర్‌పూర్‌లో మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే సంజయ్ భారీ పర్యటన..

### – లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
### – రూ. 1.60 కోట్లతో నిర్మించిన నూతన పీహెచ్‌సీ భవనం ప్రారంభం
### – రోళ్లవాగు ప్రాజెక్టు పరిశీలన.. అధికారులతో కలెక్టర్ సమీక్ష







బీర్‌పూర్, జూన్ 26 (ప్రజా జ్యోతి):జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వారు శ్రీకారం చుట్టారు.

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు:**

మండల పర్యటనకు విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేలకు బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రూ. 1.60 కోట్లతో నూతన పీహెచ్‌సీ ప్రారంభం:**

బీర్‌పూర్ మండల కేంద్రంలో రూ. 1 కోటి 60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో పీహెచ్‌సీలలో ఉదయం నుండి సాయంత్రం వరకే సేవలు ఉండేవని, కానీ రానున్న రోజుల్లో రోగులకు ఏ సమయంలో అవసరమైనా వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జగిత్యాలలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీల ఏర్పాటుతో జిల్లా పెద్ద మెడికల్ హబ్‌గా మారుతోందని పేర్కొన్నారు.

**రోళ్లవాగు ప్రాజెక్టు పరిశీలన:**

వైద్య ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ బృందం రోళ్లవాగు ప్రాజెక్టును సందర్శించింది. ప్రాజెక్టు నీటి నిల్వలు, కాలువల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి ప్రాజెక్టు వద్దే ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వానాకాలం సీజన్‌లో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు.ఈ కార్యక్రమలలో లైబ్రరీ చైర్మెన్ దినేష్, డిఎఫ్ఓ. రవి కుమార్, సర్పంచ్ హరీష్, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, ఆర్ డి వో మధుసూదన్, టీఎంహెచ్వో సుజాత, ఎంపిడిఓ భీమేష్, ఎమ్మార్వో సుజాత, పాక్స్ చైర్మెన్ నవీన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్, ఈఈ లక్ష్మణ్ రావు, డి ఈ మిలింద్, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది, మహిళలు, యువత,రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉద్యోగులకు కౌన్సిలింగ్.. తల్లిదండ్రుల పోషణపై హెచ్చరికలు

జగిత్యాల, జూన్ 26,(ప్రజాజ్యోతి).కన్న తల్లిదండ్రులను పోషిస్తామని అఫిడవిట్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు పొంది, అనంతరం వారిని నిర్లక్ష్యం చేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.సర్వీసులో ఉండగానే మరణించిన తండ్రి లేదా తల్లి స్థానంలో, అలాగే అనారోగ్యంతో మెడికల్ ఇన్‌వాలిడేషన్ పొందిన ఉద్యోగుల స్థానంలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన కొందరు తమ తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో, వారి అభ్యర్థన మేరకు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కేంద్రానికి శుక్రవారం జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్‌లకు చెందిన వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న కొడుకులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను పోషించకపోతే సంబంధిత నియామక అధికారులైన జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తామని, అటువంటి సందర్భాల్లో ఉద్యోగులపై సస్పెన్షన్‌తో పాటు డిస్మిస్ చేసే అవకాశముందని హెచ్చరించారు.అలాగే వృద్ధుల తల్లిదండ్రుల



పోషణ చట్టం--2026 గురించి వివరించి, తల్లిదండ్రుల సంక్షేమం ప్రతి సంతానానికి బాధ్యత అని స్పష్టం చేశారు. కౌన్సిలింగ్ అనంతరం ఉద్యోగులు తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చూసుకుంటామని అంగీకరిస్తూ ఒప్పంద పత్రాలు సమర్పించి వారిని వెంట తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, పి.సి. హన్మంతరెడ్డి, వి. ప్రకాశ్ రావు, ఎం.డి. యాకూబ్, రాధ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# రిసార్టులపై నియంత్రణ ఎక్కడ?

- కమాన్‌పూర్ ఘటనతో చర్చ
- అనుమతులు ఉన్నాయా?
- నిబంధనలు పాటిస్తున్నారా?
- యువకుడి మృతితో

రిసార్టులపై ప్రశ్నల వర్షం

**కరీంనగర్ క్రైం,జూన్ 26,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ శివారులోని ఓ రిసార్ట్‌లో గురువారం నిర్వహించిన బర్త్‌డే వేడుక విషాదంగా ముగియడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.స్నేహితులతో కలిసి ఆనందంగా గడపాల్సిన వేడుక ఓ యువకుడి ప్రాణాలను బలిగొనడం ప్రతి ఒక్కరినీ కలచివేసింది.ఈ ఘటనతో నగర శివార్లలో విచ్చలవిడిగా వెలుస్తున్న రిసార్టులు, అక్కడ జరుగుతున్న ప్రైవేట్ పార్టీలు, వాటి నిర్వహణపై సంబంధిత శాఖల పర్యవేక్షణ ఎంత మేరకు ఉందనే ప్రశ్నలు మళ్లీ తెరపైకి వచ్చాయి.ఇటీవలి కాలంలో కరీంనగర్ నగరానికి ఆనుకుని ఉన్న కొత్తపల్లి, కమాన్‌పూర్, చింతకుంట,నగునూరు తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రిసార్టులు ఏర్పాటు అవుతున్నాయి.పుట్టినరోజు వేడుకలు, ఫ్యామిలీ ఫంక్షన్లు,కార్పొరేట్ ఈవెంట్లు, ప్రైవేట్ పార్టీలు పేరుతో అర్ధరాత్రి దాటినా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పెద్ద శబ్దాలతో డీజేలు, మద్యం విందులు,బాణాసంచా, వాహనాల రాకపోకలతో గ్రామీణ ప్రాంతాల ప్రశాంత వాతావరణానికి భంగం కలుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,

**.ప్రభుత్వ అనుమతులు తీసుకుంటున్నారా?**

రిసార్టులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని ప్రభుత్వ అనుమతులు తీసుకుంటున్నారా? తీసుకున్న అనుమతుల పరిధిలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా? అగ్నిమాపక శాఖ నుంచి ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, గ్రామపంచాయతీ లేదా సంబంధిత స్థానిక సంస్థల అనుమతులు, వాణిజ్య లైసెన్సులు, కాలుష్య నియంత్రణ నిబంధనలు,విద్యుత్ భద్రత,పార్కింగ్ సదుపాయాలు,సీసీ కెమెరాలు,అత్యవసర భద్రతా చర్యలు వంటి అంశాలను అధికారులు క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా రిసార్టుల్లో నిర్వహించే వాణిజ్య కార్యకలాపాలకు సంబంధించిన పన్నులు,జీఎస్టీ,ఇతర ప్రభుత్వ రుసుములు సక్రమంగా చెల్లిస్తున్నారా అనే అంశాలపై కూడా సమగ్ర తనిఖీలు అవసరమని ప్రజలు కోరుతున్నారు.

**సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది..**




ముఖ్యంగా రాత్రి వేళల్లో జరిగే ప్రైవేట్ పార్టీలకు ఎలాంటి నిబంధనలు అమలులో ఉన్నాయి? రాత్రి ఎంత సమయం వరకు కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఉంది? మద్యం సేవించడం, డీజే సౌండ్ వ్యవస్థల వినియోగం, భద్రతా ఏర్పాట్ల విషయంలో చట్టపరమైన మార్గదర్శకాలను ఎంతవరకు పాటిస్తున్నారు? అనే అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పోలీసుల అనుమతి అవసరమైన కార్యక్రమాలకు అనుమతులు తీసుకుంటున్నారా లేదా అనే విషయంపైనా స్పష్టత రావాల్సి ఉందని చెబుతున్నారు. కమాన్‌పూర్‌లో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనను ఒక హెచ్చరికగా తీసుకుని జిల్లా యంత్రాంగం స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.నగర శివార్లలో నడుస్తున్న అన్ని రిసార్టులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమతులు, భద్రతా ప్రమాణాలు,పన్నుల చెల్లింపులు,చట్టపరమైన నిబంధనల అమలును పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఒక యువకుడి ప్రాణాన్ని బలిగొన్న ఈ ఘటన మరొక కుటుంబంలో ఇలాంటి విషాదం చోటుచేసుకోకుండా ఉండాలంటే సంబంధిత అధికారులు, పోలీసులు, ఇతర శాఖలు సమన్వయంతో వ్యవహరించి రిసార్టుల నిర్వహణపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేసినప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై సదస్సు.

**జగిత్యాల, జూన్ 26.(ప్రజా జ్యోతి).** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వయోధికులపై వేధింపుల నివారణ పక్షోత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 16 మంది వయోధిక మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి గృహహింస, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించగా, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, సమానత్వ వేతన చట్టాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్. దేశాయ్, జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వి.ప్రకాశ్, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, కార్యదర్శి దుబ్బెశం, బాలయ్య, ప్రసాద్, నారాయణతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయ ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకల్లో జువ్వాడి

- ఆస్పత్రి వార్షికోత్సవ కరపత్ర ఆవిష్కరణ...
-తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్




**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి ,జూన్ 26)** కోరుట్ల పట్టణంలో గల విజయ హాస్పిటల్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా పురస్కరించుకొని కరపత్ర ఆవిష్కరణ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ విజయ ఆసుపత్రిలో గుండె మెదడు కిడ్నీ షుగర్ లివర్ థైరాయిడ్ వంటి రోగాలకు ఆధునిక పద్ధతిలో ప్రత్యేక వైద్య చికిత్సలు చేస్తున్నారని నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైతే సుజీరన్ ఆపరేషన్లు నెలవారి సమస్యలకు చికిత్స గర్భసంచి ఆపరేషన్లు సంతాన సాఫల్య కేంద్రం టీవీ అల్ట్రా స్కానింగ్ మిషన్ పీటర్ డాక్టర్ ఎన్ ఎస్ టి తోపాటు ఏసీ ఆపరేషన్ థియేటర్ ఏఎంసీ ఐసీయూ క్యాజువాలిటీ సౌకర్యం కూడా కూడా కలదన్నారు అనంతరం విజయ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ రేగొండ రాజేష్ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కురుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ విజయ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేష్ రేగొండ డాక్టర్ రేగొండ ప్రియాంక రాజేష్ ఆసుపత్రి సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు